

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

ఆదివారం,15 మార్చి 2026 | 8 పేజీలు





## గ్యాస్ ఏజెన్సీలా?
# అక్రమాల కర్మాగారాలా?

- గ్యాస్ ఏజెన్సీలు పోస్ట్‌మన్లా.. లేక వినియోగదారుల తలరాత రాసే బ్రహ్మలా?
- సాఫ్ట్‌వేర్‌నే వంచించిన ఏజెన్సీల ఘనకార్యం..
- సబ్సిడీ బండలకు 'బ్లాక్' ముసుగు!
- కమర్షియల్ పంట.. సామాన్యుడికి కంటతడి.. విజిలెన్స్ ఉక్కుపాదం ఎక్కడ?
- జేసి భరత్ భరోసా ... వినియోగదారుడికి అండ

చమురు కంపెనీలు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది వినియోగదారుడికి సౌకర్యం కల్పించడానికి. ఏజెన్సీల బాధ్యత కేవలం బుక్ అయిన సిలిండర్‌ను వినియోగదారుడి ఇంటికి చేరవేసే 'పోస్ట్‌మన్' పాత్రకే పరిమితం.కానీ, దురదృష్టవశాత్తు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో గ్యాస్ ఏజెన్సీలు గీత దాటాయి. కంప్యూటర్ కీబోర్డ్ సాక్షిగా సామాన్యుడి తలరాతను రాస్తూ, సబ్సిడీ బండలను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కోట్లాది రూపాయల అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించాయి. ఏజెన్సీలు పోస్ట్‌మన్‌లా ఉండాల్సింది పోయి.. వినియోగదారుడి తలరాతను రాస్తుంటే, ఈ దోపిడీకి అడ్డుకట్ట పడేదెన్నడు? సామాన్యుడి వంటింట్లో పొయ్యి వెలిగేదెన్నడు? ఏజెన్సీల సాఫ్ట్‌వేర్‌పై గట్టి నిఘా కోసం ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..!

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..




# ప్రజా సేవ కోసమే జనసేన ఆవిర్భావం



- మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- నిడదవోలు, ధవళేశ్వరంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన మంత్రి దుర్గేష్

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ కేవలం అధికారం కోసం కాకుండా, సమాజంలో మార్పుకోసం,ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆవిర్భవించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తన చేతుల మీదుగా జనసేన జెండాను ఆవిష్కరించి, భారీ కేక్‌ను కట్ చేసి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలకు తినిపించారు. అనంతరం జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ నినదించారు. వందలాది మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరగా వారికి మంత్రి దుర్గేష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జీవన్ దాన్' అవయవదాన అవగాహన పోస్టర్‌ను ఆయనఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూపార్టీ మూలాలనుగుర్తుచేశారు.

- తరువాయి 2లో..

## వంట గ్యాస్ కొరతపై
# వదంతులు నమ్మవద్దు



**-ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం జిల్లాలో వంట గ్యాస్ కొరతపై వదంతులు నమ్మవద్దని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం ఇన్చార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం జిల్లా పరిధిలో వంట గ్యాస్ కొరత ఏర్పడుతుందని, వంట గ్యాస్ రేట్లు పెరుగుతాయని వచ్చిన వదంతులు జిల్లా పరిధిలోని ప్రజలు నమ్మవద్దని ఆయనఅన్నారు.వంటగ్యాసు కొరత ఏర్పడినట్టు,రేట్లు పెరుగుతాయని వస్తున్న వదంతులు వల్ల కొంతమంది

- తరువాయి 2లో..

# గ్యాస్ ఏజెన్సీలా? అక్రమాల కర్మాగారాలా?







మొదటిపేజి తరువాయి

సామాన్యుడి గ్యాస్ బండ..బ్లాక్ మార్కెట్ పాలు! మనం బుక్ చేయకముందే ఏజెన్సీలే దొంగ బుకింగ్‌లు చేసేస్తున్నాయి.మనకు అందాల్సిన సబ్సిడీ బండలను దొంగచాటుగా హోటళ్లకు, స్వీట్ కార్ఖానాలకు, హాస్టళ్లకు తరలించేస్తున్నాయి. కంపెనీలు ఇచ్చిన సాఫ్ట్‌వేర్‌నే అడ్డం పెట్టుకుని, కస్టమర్ల ఫోన్ నంబర్లతో ఏజెన్సీలు 'సైబర్' ఆటలాడుతున్నాయి. డెలివరీ బాయ్ నుంచియజమాని వరకు ఒక్కోబండపై రూ.500అదనంగా సంపాదిస్తూ కోట్లు కుమ్మేస్తున్నారు. "స్టాక్ లేదు" అనే మాటతో గృహిణులను ఏడిపిస్తూ, వ్యాపారులకు అర్ధరాత్రి డోర్ డెలివరీ ఇస్తున్న ఈగ్యాస్ మాఫియాపై కాకినాడ జేసీ అపూర్వ భరత్ ఉక్కుపాదం మోపుతుంటే, మిగిలిన చోట్ల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు.

**సాఫ్ట్‌వేర్ ముసుగులో సైబర్ దోపిడీ!**

కంపెనీల నిబంధనల ప్రకారం వినియోగదారుడు తన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకోవాలి. కానీ ఇక్కడే ఏజెన్సీలు తమ మేధాశక్తిని వాడుతున్నాయి.

**- డేటా చోరీ:** వినియోగదారుల ఫోన్‌నంబర్లు, ఆధార్ వివరాలు ఏజెన్సీల వద్దేఉండటంతో,ఖాతాదారులకు తెలియకుండానే వెనకదారిలో బుకింగ్‌లు సృష్టిస్తున్నారు.

**- సెకండ్ ఆప్షన్ స్కామ్:** బుకింగ్ ఆప్షన్లలో వినియోగదారుడి నంబర్ కాకుండా,ఏజెన్సీలకు అనుకూలమైన రెండోనంబర్‌నుఎంట్రీ చేస్తున్నారా? అసలువేలాది మంది కస్టమర్ల పర్సనల్ డేటా ఎవరి కంట్రోల్‌లో ఉంది? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న. అధికారులు దీనిపై నిగ్గుతేల్చాల్సి ఉంది.

**డెలివరీ బాయ్ నుంచి కోటీశ్వరుల వరకు..**

ఒక్కో సిలిండర్‌ను ఇంటికి చేర్చినందుకు రూ.25 వసూలు చేసే డెలివరీ బాయ్, అదే బండను బయట అమ్మితే రూ.500 సంపాదిస్తున్నాడు. అంటే ఏజెన్సీలో పని చేసే 40-50 మంది డెలివరీ బాయ్స్ ద్వారా రోజుకు లక్షల రూపాయలు, నెలకు కోట్ల రూపాయలు అక్రమంగా మళ్లించబడుతున్నాయి.ఈఆదాయం కేవలం డెలివరీ బాయ్స్‌కే కాకుండా, ఏజెన్సీ యజమానుల నుంచి అధికారుల వరకు 'మామూళ్ల' రూపంలో పంచుకోబడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కమర్షియల్ 'పంట'.. దోపిడీకి అండ!**

ఏజెన్సీలకు సామాన్య వినియోగదారుడి కన్నా కమర్షియల్ వాడకమే లాభదాయకంగా మారింది. సబ్సిడీ బండలను అడ్డగోలుగా కర్మాగారాలు, హాస్టళ్లు, రోడ్లమీద వ్యాపారం చేసే ప్రతి వ్యాపారస్తుడు, హోటళ్లు, క్యాంటీన్లకు తరలిస్తూ విచ్చలవిడిగా సంపాదిస్తున్నారు. రాజకీయ పలుకుబడి, అధికారుల సంపూర్ణ సహకారం తోడవ్వడంతో ఈ దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది.

**విజిలెన్స్ ఉక్కుపాదం మోపాలి!**

ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు నిద్ర వీడాలి.

- ఏజెన్సీకి వస్తున్న స్టాక్ ఎంత?
  అది నిజంగా రిజిస్టర్డ్ కస్టమర్లకే వెళ్తుందా?
- డెలివరీ బాయ్స్ లొకేషన్ ట్రాకింగ్ ఎందుకు చేయడం లేదు?
- హోటళ్లలో దొరుకుతున్న డొమెస్టిక్ సిలిండర్లపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

సామాన్యుడి వంటింట్లో పొయ్యి వెలగాలంటే ఈ గ్యాస్ మాఫియా గుట్టు రట్టు కావాల్సిందే.

## కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ భరోసా!

**యుద్ధ కాలంనుండి జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ, కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ గ్యాస్ మాఫియాపై డేగ కన్ను వేశారు. మిగిలిన జిల్లాల్లో అక్రమార్కులు రెచ్చిపోతుంటే, కాకినాడ జిల్లాలో మాత్రం ఆయన తీసుకున్న కఠిన చర్యల వల్ల వినియోగదారులు ధైర్యంగా ఉన్నారు.అక్రమాలను అరికట్టడంలో ఆయన చూపిన దూరదృష్టి జిల్లాకు కొండంత భరోసానిస్తోంది.**

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు





**ఘనంగా టీడీపీ 2,7,8 వార్డు కమిటీల ప్రమాణ స్వీకారం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసి చైర్మన్ అక్కల.**

**రామచంద్రపురం:** రామచంద్రపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 2, 7, 8 వార్డుల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచాలని అన్నారు.

ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వార్డు అధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

అధ్యక్ష కార్యదర్శులు వీరే.. రెండో వార్డ్ అధ్యక్ష కార్యదర్శులుగా గలింకి సూరిబాబు, గల్లిదేవర సుధాకర్, ఏడో వార్డు గణేష్ నగర్ అధ్యక్ష కార్యదర్శులుగా టేకుమూడి సామ్యూల్, మేడిశెట్టి శ్రీ మసేను లు, 8 వ వార్డు గంగమల్ల వారి వీధి అధ్యక్ష కార్యదర్శులుగా చిక్కాల వీరాస్వామి, భూపతి సంధ్యారాణి లతో పాటు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, క్లస్టర్ వన్ మేడిశెట్టి సూర్యనారాయణ క్లస్టర్ 2 ఇన్చార్జి కంచుమర్తి బాబురావు ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. యూనిట్ ఇన్చార్జులు పెందుర్తి విజయలక్ష్మి చింతాకులు ప్రకాష్, ఉపాధ్యక్షులు చందమామ వాసు, సెక్రటరీ కవల నానాజీ, రెండో వార్డ్ కౌన్సిలర్ సుధీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగుమర్తి వీరబాబు, మాజీ కౌన్సిలర్లు గడి గోవిందు అల్లం శ్రీను, కట్ట నాగేశ్వరరావు, దంగేటి గౌరీ శంకర్, బల్ల శివరామకృష్ణ,గడి జగన్ బ్రహ్మం మురళి, మనోజ్, వార్డు పెద్దలు గాలికి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ కోసమే జనసేన ఆవిర్భావం

మొదటిపేజి తరువాయి

పార్టీప్రస్థానాన్ని వివరిం చారు.జనసేన పార్టీ ప్రజా సేవ కోసం పుట్టిందన్నారు.ప్రజల కంట కన్నీరు రాకుండా ఉండాలన్న ఉద్దేశంతో 2014 మార్చి 14న అంటే 12 ఏళ్ల క్రితం జనసేనాని పవన్‌కళ్యాణ్‌పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన ఏడు సిద్ధాంతాలు పార్టీకి దిక్సూచిగా నిలుస్తున్నాయన్నారు. కులాలను కలిపే ఆలోచన విధానం, మతాల మధ్య వైషమ్యం లేని రాజకీయం, భాషా వైవిధ్యాన్ని గౌరవించే సంప్రదాయం, మన సంస్కృతినికాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతిపైరాజీలేనిపోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం..ఇవే జనసేనకు పునాదులుగా అభివర్ణించారు.పార్టీసభ్యత్వం ఉన్న జనసైనికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించి అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఎన్ని అవమానాలు ఎదురైనా, వ్యక్తిగత విమర్శలు వచ్చినా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన పంథాను మార్చుకుండా 2024 ఎన్నికల్లో ఓట్లు చీలకుండా చూపిన వ్యూహచతురత వల్ల కూటమి విజయం సాధించిందని, పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి జనసేన సత్తా చాటారని కొనియాడారు.అధికారం వచ్చినా గర్వపడకుండా సామాన్యులకు చేరువవ్వాలనే తపన జనసేనానిదన్నారు.ఎంత సుదీర్ఘమైన ప్రయాణమైనా సరే ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని, మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చాను..బలమైన రాజకీయ వ్యవస్థ ఉండాలని వచ్చానన్న పవన్ కళ్యాణ్ మాటలు విశ్వసించి జనసేన సభ్యత్వం పొందాలని కోరారు..పారదర్శకతకు నిదర్శనం జనసేన పార్టీ చిహ్నం అన్నారు.

## వంట గ్యాస్ కొరతపై వదంతులు నమ్మవద్దు

మొదటిపేజి తరువాయి

గ్యాస్‌వెంట వెంటనే బుక్ చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా పోలవరం జిల్లా పరిధిలో వంట గ్యాస్ కొరత లేదన్నారు. వంటగ్యాస్ కొరత ఏర్పడుతుందని వస్తున్న వదంతులను ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు నమ్మవద్దని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



**ఉండి, మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, దైవచింతన అలవర్చుకున్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ తెలిపారు. శనివారం ఉండి మండలం మహదేవపట్నం శివారు ఉత్తర పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం జిల్లా అధికారి పి.ఎస్.ఎన్.రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సరస్వతి దేవి విద్యకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.అనంతరం సరస్వతి దేవి విగ్రహం దాత, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సార్వత్రిక విద్యాపీఠం జిల్లా అధికారి పిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ తాను ఉపాధ్యాయునిగా ఏ పాఠశాలలో పనిచేస్తే అక్కడ విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, మహదేవపట్నం నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు కోట విగ్నేశ్వర రావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన సిటీ అధ్యక్షులు తోట సుధీర్ ఆధ్వర్యంలో 13వ ఆవిర్భావ దినోత్సవం






## - సేవా స్ఫూర్తితో రక్తదాన శిబిరం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడలో సేవా కార్యక్రమాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జన సేన పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి( బాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా నాయకులు జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. సమాజ సేవకు అంకితభావంతో యువత ముందుకు రావడం సంతోషకరమని నాయకులు తెలిపారు. ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడని అన్నారు. ఆయన స్థాపించిన జనసేన పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ సేవా సిద్ధాంతానికి నిదర్శనమని చెప్పారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ జాతీయ స్థాయిలో కూడా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ జనసేన పార్టీ సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, బలహీన వర్గాలకు తోడ్పాటు అందించడం పార్టీ లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయి వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని అన్నారు. నగర అధ్యక్షుడు తోట సుధీర్ మాట్లాడుతూ జనసేన పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం కావడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఉద్యమ స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కాకినాడ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. పవన్ కళ్యాణ్ చూపిన సేవా మార్గంలో పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం మరింతగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో బలమైన అనుబంధాన్ని పెంపొందించుకోవడమే జనసేన పార్టీ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

# లోక్ అదాలత్‌లో 2536 కేసులు రాజీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** హైకోర్టు మరియు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం గల అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ లోక్ అదాలత్‌నకు మొత్తం నాలుగు బెంచ్‌లు ఏర్పాటు చేయగా, మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి, కె.ఎం.ఎల్.గణేష్ అడ్వకేట్ మెంబర్‌గా, మరియు రెండవ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి డా.కె.దీప దైవకృప, ఎస్.మురళీ శ్రీనివాస్ అడ్వకేట్ మెంబర్‌గా, మూడవ బెంచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్.దేవి రత్నకుమారి, ఎం.రాంబాబు అడ్వకేట్ మెంబర్‌గా, 4వ బెంచ్‌కు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.బుల్లెమ్మ, పి.చినచంటి అడ్వకేట్ మెంబర్లుగా వ్యవహరించగా, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2536 కేసులు, సివిల్ కేసులు 64, క్రిమినల్ కేసులు 2476 రాజీ చేయడం జరిగిందని, 7వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.చంద్రమౌళీశ్వరిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేషనల్ లోక్ అదాలత్‌కు వివిధ కేసులలో వచ్చిన కక్షిదారులకు, అడ్వకేట్ చిటికెన చంద్రశేఖర్ పులిహోర మరియు త్రాగునీరు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జై జనసేన, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి త్రిమూర్తులు మండల యువజన అధ్యక్షులు కొచ్చ లోవరాజు, జానకి దుర్గాప్రసాద్, బొదిరెడ్డి రాజు, జన సైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేసిన తహశీల్దార్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ వెంకటలక్ష్మి శనివారం గాయత్రి గ్యాస్ ఏజెన్సీ గొడౌన్‌ను, ఆఫీస్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేసి వంట గ్యాస్ నిల్వలను పరిశీలించడంతో పాటు, ఆన్‌లైన్‌లో నిల్వల స్టేటస్‌లో ఉన్న వాటిని పరిశీలించడం జరిగింది. అలాగే గ్యాస్ నిల్వలను ఎప్పటికప్పుడు తహశీల్దార్ కార్యాలయాలనికి వివరాలను తెలియజేయాలని ఆమె గ్యాస్ నిర్వాహకులకు సూచించారు. గ్యాస్ సిలిండర్లను ప్రజలకు బుకింగ్ చేసుకున్న వార్కి ప్రాధాన్యత క్రమంలో అందించాలని, వినియోగదారులను ఎటువంటి ఇబ్బందికి గురి చేయకూడదని, గ్యాస్ డెలివరీకి అధిక ధరలు వసూలు చేయకూడని, తహశీల్దార్ సూచించారు. దీనిలో భాగంగా పట్టణంలోని భారత్ గ్యాస్, లలిత గ్యాస్, శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ కార్యాలయాలను, డెలివరి విధానాన్ని ఆమె తనిఖీ చేసి నిర్వాహకులకు, సిబ్బందికి పలు సూచనాలు చేశారు. ఆమె వెంట వీఆర్వోలు కిరణ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

# గ్లకోమా ముగింపు వారోత్సవాలలో పాల్గొన్న వైద్య సిబ్బంది






**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు ఈ నెల 8వ తేది నుండి 14వ తేది వరకు నిర్వహించిన గ్లకోమా వారోత్సవాలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా డిపిఎం వైద్యులు (కంటి వైద్య నిపుణులు) శ్రీవిద్య మాట్లాడుతూ కంటికి సంబంధించి ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే 40ఏళ్ళకు పైబడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసిన రావడం, వెలుతురు చుట్టు రంగుల వలయం కనిపించడం, తరచుగా తలనెప్పితో పాటు, కంటిచూపు ఎరువు, వాంతులు, కనుగుడు నెప్పి కలగడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రి నందు కంటి వైద్య విభాగం వైద్యులను సంప్రదించాలని ఆమె తెలిపారు.

దీనిలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉమ మహేశ్వరి, వైద్యులు రాజ్ కుమార్‌లు చేశారు.

సుమారు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 47 మందికి కళ్ళ అద్దాలు వేయడం జరుగుతుందని, ఈ పరీక్షలలో తేలిందని, కంటి వైద్య నిపుణులు డా.శ్రీవిద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి బృందం, ఆసుపత్రి హెడ్ సిస్టర్ రమాదేవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తీపర్రులో జనసేన ఆవిర్భావ దినోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు గ్రామంలో మార్చి 14వ తేదీ శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న జనసేన స్తూపం వద్ద తీపర్రు గ్రామ జనసేన అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ జనసేన జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెదేపా, బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# 25 కోట్లతో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణం



– శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కోనసీమ తిరుమల వాడపల్లిలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25కోట్లతో కళ్యాణమండపం, 700మంది కెపాసిటీతో డార్మెటరీ, అన్నదానం హాల్, 90 గదుల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆకుల రామకృష్ణ, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో కల్సి శంకుస్థాపన చేశారు. తిరుమల తరహాలో వాడపల్లి పుణ్యక్షేత్రం దినదిన ప్రవర్ధమానమై విలసిల్లుతుందని, మరో తిరుమలగా భాసిల్లుతూ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. నేడు ఇక్కడ ఆర్యవైశ్య ప్రముఖులు అంతా ఏకమై మంచి కార్యక్రమానికి అంకురార్పణ చేశారని ప్రశంసించారు. ఆర్యవైశ్య కళ్యాణమండపం, డార్మిటరీలు, గదులు నిర్మాణంతో మరిన్ని సౌకర్యాలు ఏర్పడి వాడపల్లి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఆర్యవైశ్య కళ్యాణమండపం, డార్మిటరీ, గదులు కట్టాలని శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం తదితర ఆర్యవైశ్య ప్రముఖులను కోరడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వం తరపున సైతం డార్మిటరీ, గదుల నిర్మాణానికి శంకుస్థాపన జరగనుందన్నారు. ముందుగా ఆర్యవైశ్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం శుభసూచకమన్నారు.

త్వరితగతిన పనులు జరిగి వచ్చే పుష్కరాల కల్లా ఆర్యవైశ్య కళ్యాణమండపం, గదులు నిర్మాణం పూర్తికావాలని ఆకాంక్షించారు. వాడపల్లి అభివృద్ధికి ప్రభుత్వం తరపున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ స్కీంలో వాడపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

# ఏఈసీఎంఏ సంయుక్త కార్యదర్శిగా బోనం కనకదుర్గ ఏకగ్రీవ ఎన్నిక



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఓడలరేవులోని బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్పర్సన్ బోనం కనక దుర్గ, అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు మరియు ప్రాంతాల పరిధిలో ఉన్న అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్లు ఈ అసోసియేషన్లో సభ్యులుగా ఉంటాయి. ఇటీవల అమరావతిలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కనక దుర్గ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సాంకేతిక విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసి, ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాల అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు. కనకదుర్గ ఎన్నిక సందర్భంగా బీవీసీ విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డి.మహేశ్వర్, ఎ.ప్రవీణ్, కార్యనిర్వహణాధికారి ఎ.వై.ఆర్.వి.ప్రసాద్, వివిధ విభాగాధిపతులు మరియు సిబ్బందిని కనకదుర్గను అభినందించారు.

# 57 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు

– అందజేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 43,92,666 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 57 మంది లబ్ధిదారులకు డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆయన క్యాంపు కార్యాలయం వద్ద శనివారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు.లబ్ధిదారులకు త్వరితగతిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాలు అక్కిసకు హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్స్ అవార్డు






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్స్ అవార్డు బాలు అక్కిసకు దక్కింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో ఈనెల13న జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్.హెచ్.ఆర్.సి) న్యూఢిల్లీ మెంబర్ డాక్టర్ జస్టిస్ బిద్యుత్ రంజాన్ సారంగి చేతుల మీదుగా అవార్డు బాలు అక్కిస అందుకున్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చేన మానవ హక్కుల కార్యకర్తలు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోలవరం జిల్లా రంపచోడవరంకు చెందిన బాలు అక్కిసకు హ్యూమన్ రైట్స్ వాచ్ గ్లోబల్కు జాతీయ సెమినార్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల అమలు, వాటి ఉల్లంఘనకు సంబంధించిన అం శాల మీద విస్తృతంగా చర్చించడం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాల మానవ హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయం, మానవ హక్కుల ప్రచారం, సంరక్షణ కొరకు విస్తృతంగా కృషి చేస్తున్నందుకు బాలు అక్కిస కు 'హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్స్ అవార్డు' ను ప్రధానం చేసినట్టు వక్తలు ప్రశంసించారు. మానవతా విలువలు కలిగి సమాజ శ్రేయస్సు కోసం పోరాడుతూ, ప్రతీ ఒక్కరికి వారి హక్కులను కాపాడటంలో ముందుండే బాలు అక్కిస లాంటి కార్యకర్తలు అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమ లో భాగంగా హ్యూమన్ రైట్స్ ఫ్రెంట్ ఇండియా చైర్మన్ మనోజ్ జెన హిందాల్కొ వంటి పెద్దలు, భారతదేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖ మానవహక్కుల కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పోలవరం జిల్లా ఎటపాక జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ మాట్లాడుతూ ప్రశ్నిస్తా అని ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ప్రజా సమస్యల కోసం పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని స్థాపించిన పార్టీ జనసేన పార్టీ ఈ శనివారంకి జనసేన పార్టీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తిచేసుకుని 13 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు జనసేన పార్టీ ముఖ్య పాత్ర పోషిస్తుంది ఏ విధంగా అయితే పంచాయతీరాజ్ శాఖలో మరియు తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యల వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేవిధంగా ప్రజాసమస్యల పట్ల నిరంతరం జనసేన పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుంది అని తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మారసు గంగాధర్, కొమ్ము వెంకటేశ్, రాపోలు కుమార్ స్వామి, గోడేటి నాగరాజు, గుంజ రాజు, తేనె చిన్న వెంకన్న, బొడ్డు ఆనంద్, ఎడ్ల లోకేష్, జెట్టి కృష్ణ, ఓబినేని శివ కృష్ణ, కోరుకొండ ధనరాజ్, పర్సిక వీర్రాజు, కోళ్ళ రామ్, పంతటి ఆంజనేయులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు

– కొద్దిపాటి గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉచ్చిలి మెగా మంచినీటి పథకం వద్ద రాజమహేంద్రవరం నుండి వస్తున్న కారు కరెంటు స్తంభాన్ని ఢీకొని ఎదురుగా ఉన్న చెత్త నుండి సంపత్ కేంద్రం స్తంభాన్ని ఢీకొంది. శ్రీకాకుళం నుండి రైలు మార్గంలో రాజమహేంద్రవరం చేరుకుని అక్కడ నుండి అద్దె కారులో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వస్తున్న సందర్భంలో ఉచ్చిలి వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇరువురుకి కొద్దిపాటి గాయాలతో బయటపడ్డారు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.

## వైభవంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దామోర కృష్ణారావు, గణపతి, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు , వ్రత పురోహితులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ అక్రమాలపై తనిఖీల పర్వం సామాన్యుడి వంటగదికి భరోసా !

గ్యాస్ అక్రమాలపై
టోల్ ఫ్రీ నెంబర్
8886903611

కాకినాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ పరిస్థితుల సాకుతో జిల్లాలో గ్యాస్ కొరత వస్తుందనే పుకార్లకు చెక్ పెట్టేందుకు జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. సామాన్యులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

**అక్రమ వినియోగంపై అధికారుల పంజా!**

ఇళ్లలో వాడుకోవాల్సిన వంట గ్యాస్‌ను వ్యాపార అవసరాలకు వాడుతున్న వారిపై అధికారులు దాడులు నిర్వహించారు. హోటళ్లు, రెస్టారెంట్లు మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 45 సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఒక్కరోజే 13 సిలిండర్లు పట్టుబడగా, మొత్తం 22 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

**అవగాహన ముఖ్యం..ఆందోళన వద్దు!**

గ్యాస్ అయిపోతుందనే భయంతో సిలిండర్ పూర్తిగా ఖాళీ అవ్వకముందే బుక్ చేసుకోవద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కసారి గ్యాస్ రీఫిల్ తీసుకున్న తర్వాత 21 రోజుల వరకు మళ్ళీ బుకింగ్ చేసే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని గమనించకుండా ముందే బుక్ చేసుకుంటే, నిజంగా అవసరమైన సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

**మీ ఫిర్యాదుల కోసం ప్రత్యేక కేంద్రం!**

గ్యాస్‌సరఫరాలో ఏవైనాసమస్యలుఉన్నా లేదా అక్రమాలు జరుగుతున్నట్లు గమనించినా వెంటనే సమాచారం అందించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని (నంబర్: 8886903611) అందుబాటులోకి తెచ్చారు.

## రావులపాలెంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





రావులపాలెం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రావులపాలెంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు. సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ఒక విజనరీతో రాజకీయం చేస్తున్నారని, అందుకు మనమంతా గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి రాబోయే రోజుల్లో మరింత బలంగా పార్టీని తీర్చిదిద్దాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాటు భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో మన నాయకుడు ఉన్నారని, అందుకు అనుగుణంగా మనం నడుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు,మేజర్ న్యూస్ : మండలం ఆగడాలంక గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవంలో శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి విచ్చేసిన తమ అభిమాన నాయకుడికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. జాతర సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, ప్రజలతో ఎమ్మెల్యే ధర్మరాజు ఆత్మీయంగా ముచ్చటించి వారి అభ్యర్థనలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు,జనసేన పార్టీ కార్యకర్తలు,జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివారం కూడా వైద్యం అందిస్తున్న లక్ష్మీపురం ప్రభుత్వ వైద్యశాల వైద్యులు



ఎటపాక, మేజర్ న్యూస్ : పోలవరం జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్‌సి) లో జులై 24 నుండి ఇప్పటి వరకు పిహెచ్‌సి లో ప్రైవేట్ హాస్పిటల్ లెక్కలో ట్రీట్మెంట్ అందిస్తున్న డాక్టర్ లు మురళి కృష్ణ మరియు ప్రసన్న లక్ష్మి లపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.డెంగ్యూ వచ్చి ప్లేట్లేట్స్ 60,000కు పడిపోయిన గాని కణాలు బయట నుండి తెచ్చి ఎక్కించి ఆ వ్యక్తి ప్రాణం నిలబెట్టి, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలకు తొందరగా తగ్గే విధంగా ట్రీట్మెంట్ అందిస్తుండటం పట్ల పేషెంట్లు, వారి బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ హాస్పిటల్‌లో అయినా ఆదివారం డాక్టర్స్ ఉండరు కానీ ఈ లక్ష్మీపురం హాస్పిటల్‌లో మాత్రం ఆదివారం కూడా ఓపి చూస్తు, అన్నీ రకాల జబ్బులకు, షుగర్, బి పి, థైరాయిడ్ జబ్బులకు, ట్రీట్మెంట్ చేస్తూ మందులు ఇస్తున్నారని ఆనందం వెలిబుచ్చుతున్నారు. హాస్పిటల్‌లో క్లీన్ & గ్రీన్ కార్యక్రమం చేపట్టడం, 24 గంటలూ హాస్పిటల్‌లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారని గ్రామస్తులు చెప్పడం జరిగింది. ఈ విధంగా అన్ని గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు చూడాలని ప్రజలు కోరడమైనది.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం




రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి రాజీ కేసులు పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా 56 క్రిమినల్ కేసులు పరిష్కారం చేసి రూ.3,07,510లు జరీమానా వసూలు చేసారు. అలాగే పెట్టి కేసులు 464 ద్వారా రూ.1,52,610లు, బి.యస్.యన్.యల్.పి.యల్.సి లు మూడు పరిష్కారం ద్వారా రూ.2,509లు మొత్తం 523 కేసులు పరిష్కారం ద్వారా రూ.4,62,629లు వసూలు చేసారు. కోర్టు పరిధిలో పలు కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారించామని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.మురళీ గంగాధరరావు తెలిపారు.ఈకార్యక్రమంలో బెంచ్ మెంబర్స్‌గా యాళ్ళ శ్రీనివాస రావు, అడ్వకేట్స్ యం.బాలసత్య నారాయణ, డి.లక్ష్మీనారాయణ, అడ్వకేట్స్, కోర్టు స్టాఫ్ పాల్గొన్నారు.

## భక్త జనంతో శోభిల్లిన వాడపల్లి క్షేత్రం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువ జామున సుప్రభాత సేవ, తొలి హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనాలకు అనుమతినిచ్చారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవిందనామస్మరణతో ప్రతిధ్వ నించాయి. స్వామివారికి సుప్రభాత సేవ నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం కళ్యాణం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం అధిక సంఖ్యలో స్వామివారి ఆదాయం రూ.80 లక్షలు సమకూరింది.

# స్వామీజీచే యాతగిరి పంచాంగం ఆవిష్కరణ



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నుండి గత ఐదు దశాబ్దాలుగా ప్రచురితమవుతున్న యాతగిరి మధ్వ పంచాంగాన్ని ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆవిష్కరించారు. హైదరాబాద్ లింగంపల్లి ఉత్తరాది మఠంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పంచాంగ ప్రచురణకర్త యాతగిరి మద్వేష్ మధ్వ పంచాంగాలను అందజే యగా స్వామీజీ ఆవిష్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతినిత్యము పంచాంగాన్ని ఆచరించడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందగలమని అన్నారు. పంచాంగం ప్రతి ఒక్కరికి దిక్సూచి వంటిదని తిథి, వార, నక్షత్ర, కరణ, యోగ లను తెలుసుకోవడం ద్వారా చేపట్టిన కార్యక్రమాలన్నీ విజయవంత మవ్వడానికి భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది అన్నారు. పంచాంగములో అనేక విషయాలను పండితులు పొందుపరుస్తూ ఉంటారని వాటిని ఆచరించడం ద్వారా గురువుల అనుగ్రహంతో పాటు సన్మార్గంలో పయనించేందుకు మార్గదర్శకంగా ఉంటుందని స్వామీజీ అన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా యాతగిరి మధ్వ పంచాంగా ప్రచురిస్తూ మధ్వ సమాజానికి మరియు మఠానికి విశేష కృషి చేస్తున్న పరశురామ్ ను ఆశీర్వదించారు.యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ మధ్వజనుల సౌకర్యార్థం మా తాతగారైన స్వర్గీయ కృష్ణమూర్తి ఆచార్యులు పంచాంగాన్ని ప్రచురిస్తూ ఉండేవారని ఆ సాంప్రదాయాన్ని మా నాన్నగారు కొనసాగించడమే కాక మా చేత కూడా అద్భుత దైవ కార్యక్రమాన్ని ఆచరింప చేయిస్తున్నారని అన్నారు. స్వామీజీ సంచార కార్యక్రమంలో విశేష ప్రాంతాలకు సందర్శిస్తూ ఉన్న అపురూప దృశ్యాలను ఈ పంచాంగములో ప్రచురించడం జరిగిందన్నారు. అధికమాస సందర్భంగా నిర్వహించాల్సిన విధి విధానాలను కూడా ప్రస్తావించామని, అధిక మాస పూజా కార్యక్రమాల నిర్వహణకు కాకినాడ సత్యదేవ మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేశామని మద్వేష్ వివరించారు. ఈ పంచాంగాన్ని అందరికీ ఉచితంగా అందజేయబడుతుందని కావలసినవారు 9640662837 లేదా 98484 84192 వాట్సాప్‌కి చిరునామా పంపాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో మఠ దివాన్ సుధా పండితులు శశి ఆచార్, సుధా పండితులు జయతీర్థచార్, పగడాల పద్మనాభచార్, సులేబావి నరసింహాచార్, మౌనిక,శోభసూర్యనారాయణ, పన్యాల బుజ్జి, యాతగిరి రఘోత్తమాచార్, శ్రీరమామణి పలువురు పాల్గొన్నారు.


# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే నెహ్రూకి ఆహ్వానం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల భాగంగా మార్చి 16న అమరావతిలో జరిగే 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ హాజరు కావాలి అని ఎమ్మెల్యే నెహ్రూకి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆహ్వాన పత్రం అందించి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలంలో 58 అడుగుల అమరజీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ, స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్యాగం మర్చిపోలేదని, త్యాగాన్ని గుర్తిస్తే చరిత్ర మాట్లాడుతుందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆయన ప్రాణ త్యాగం భావితరాలకు స్ఫూర్తి అన్నారు. అమరావతి కేవలం ఒక రాజధానిగా కాకుండా సంస్కృతి, త్యాగం, పునర్నిర్మాణ సంకల్పం కలిసిన పవిత్ర భూమి అని, నేడు అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశల ప్రతిరూపం అని రేపటి తరాలకు మార్గదర్శిక వెలుగు కొనియాడారు. అటువంటి పవిత్ర భూమిపై త్యాగానికి ప్రతీకగా నిలిచే మహనీయుడు స్మృతి వనం చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి వాడపల్లి వెంకన్న అధ్యయనోత్సవాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో నేటి నుండి 19 వరకు ఐదు రోజులపాటు ద్రవిడ వేద అధ్యాయ నోత్సవ సేవలు నిర్వహించనున్నట్లు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఆలయంలో ద్రవిడ వేద పారాయణం జరుగుతుందని, మార్చి 15 ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి గ్రామోత్సవంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మార్చి 16 సోమవారం సాయంత్రం 6 గంటలకు గరుడ వాహన సేవ, మార్చి 17 మంగళవారం సాయంత్రం 6 గంటలకు సింహ వాహన సేవ, మార్చి 18 బుధవారం సాయంత్రం 6 గంటలకు హంస వాహన సేవ మార్చి 19 గురువారం సాయంత్రం 6 గంటలకు గరుడ, సింహ, హంస వాహన సేవలు జరుగుతాయి. అదే రోజు ఉదయం 9 గంటలకు ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు కోరారు. ఈ ఐదు రోజులు అష్టోత్తరాలు, కళ్యాణాలు లేటుగా మొదలుపెడతారు. భక్తులు గమనించాలని కోరారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన



సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు అందుతున్న సేవల నాణ్యత పై పరిశీలనకు గాను జిల్లా కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న సామర్లకోట సిహెచ్కి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు, పరిశుభ్రత హైజినిక్, రోగులకు అందుతున్న చికిత్సలు, ఆసుపత్రి మౌలిక సదుపాయాల ఏర్పాటు, కొరత, సీసీ కెమెరాలు ఏర్పాటు, వాటి ప్రయోజనాలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల పరిస్థితి, సిబ్బంది కొరత, ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, ఆసుపత్రిలో రోగులకు ఏర్పాటుచేసిన పడకల పరిస్థితి, వాటి పరిశుభ్రత తదితర అంశాలపై డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న, డాక్టర్ రాములు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సేవలపై సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్వాలిటీ అసెస్మెంట్ తనిఖీల్లో భాగంగా ఆస్పత్రిని సందర్శించడం జరిగిందన్నారు. ప్రజలకు అందించే వైద్య సేవలు మెరుగు పరచడంతో పాటు ఆసుపత్రుల అభివృద్ధికి ఈ తనిఖీలు దోహద పడతాయన్నారు. ఆస్పత్రిలో సేవలు అభినందనీయంగా ఉండి ఎంపికైన ఆసుపత్రులకు ఒక బెడ్కు సంబంధించి రూ. 10వేలు చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా ప్రముఖ అప్పగించిన ఆసుపత్రుల్లో అసెస్మెంట్ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 16, 17 తేదీల్లో అండర్-14 బాలబాలికలకు సెలక్షన్స్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఈనెల 16వ తేదీన రంపచోడవరం డివిజన్, 17వ తేదీన చింతూరు డివిజన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అండర్-14 గిరిజన బాలబాలికలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ పిఓ, ఇన్చార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్ శనివారం తెలిపారు. విభాగాలు : 1. ఆర్చరీ, 2. అథ్లెటిక్స్ (400మీ, 800మీ, 3కిలోమీటర్లు / 5కిలోమీటర్లు, జావలిన్ త్రో, లాంగ్ జంప్), 3. వెయిట్ లిఫ్టింగ్ (బాలికలు) 4. హాకీ (బాలికలు), 5. కో-కో (బాలికలు), 6. ఫుట్ బాల్ (బాలికలు), 7. బాక్సింగ్ విభాగాలలో సెలక్షన్స్ నిర్వహిస్తారన్నారు. ఈ సెలక్షన్స్లో ఎంపికైన వారికి ఖేలో ఇండియా సెంటర్ ఫర్ ఎక్సెన్స్, కడపలో శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉచితంగా తర్ఫీదు ఇస్తారన్నారు. ఈ సెలక్షన్స్లో పాల్గొనే విద్యార్థులు కచ్చితంగా ఆధార్ కార్డ్, క్యాస్ట్ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**– మండలంలో రాయనున్న 925 మంది విద్యార్థులు**



కొత్తపేట, మేజర్ న్యూస్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు మండల విద్యాశాఖ అధికారులు ఎమ్.హరిప్రసాద్, లీలావతి సర్వం సిద్ధం చేశారు. ఈ నెల16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల నుండి 670 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు మొత్తం 925 విద్యార్థులు రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలలో ప్రభుత్వం సూచనలు మేరకు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి వసతి, లైటింగ్, ఫ్యాన్లు ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరుగు రోజులలో పరీక్షా కేంద్రలవద్ద మండల తాసిల్దార్ 144 సెక్షన్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్ష రాసేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు తమ హాల్ టికెట్ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్లకు తీవ్ర గాయాలు





రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని చెరుకుంపాలెం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లాగరాయి గ్రామానికి చెందిన తండ్రి కూతుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన తంగేటి శ్రీను కుమార్తె దేవి ప్రియను బీఈడీ ఎగ్జామ్ రాయించి లాగరాయి బైక్పై తీసుకువస్తుండగా చెరుకుంపాలెం గ్రామం వద్ద గేదె అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో దేవి ప్రియకు కుడికాలు, శ్రీనుకు ఎడమ చేయి ఫ్యాక్చర్ అయింది. జడ్డంగి పిహెచ్సిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం రెఫెరల్ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను స్థానిక టిడిపి, వైసిపి నేతలు గనజాల తాతారావ్, కొంగర మురళీకృష్ణ, వాసంశెట్టి గంగాధర్లు పరామర్శించి వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు




సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదు ఈ మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో వస్తున్న వంటగ్యాస్ కొరత పుకార్లు నమ్మవద్దని తహసిల్దార్ కే.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామర్లకోట పట్టణ పరిధిలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీలను ఆయన శనివారం వీఆర్వోలతో కలిసి పరిశీలించారు. గ్యాస్ సిలిండర్లను నిల్వలను ప్రత్యక్షంగా చూసి నిర్ధారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామర్లకోట మండలంలో వంట గ్యాస్ కొరత అసలు లేదన్నారు. యుద్ధ వార్తలు వింటున్న ప్రజలు గ్యాస్ కొరత ఏర్పడుతుందనే భయంతో కంగారు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలు భయంతో గృహాల్లో ఉన్న సిలిండర్లలో గ్యాస్ ఉండగానే గ్యాస్ కొరకు ఆన్లైన్ బుకింగ్ చేయడంతో గ్యాస్ బుకింగ్ సంఖ్య పెరిగిపోతూ వస్తుందన్నారు. ప్రజలు గ్యాస్ విషయంలో ఆందోళన చెందకుండా గ్యాస్ అయిన తర్వాత సిలిండర్ కోసం బుక్ చేసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ పొందే విషయంలో ఏమైనా ఇబ్బంది ఎదురైతే దగ్గర్లోని సచివాలయాలు గాని, రెవెన్యూ సిబ్బందిని గాని సంప్రదించి గ్యాస్ సమస్యలు పరిష్కరించుకోవచ్చు న్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతకు సంబంధించి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక మొబైల్ నెంబర్గా 8886903611 ను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు అవసరమైతే ఈ నెంబర్ను సంప్రదించి గ్యాస్ సమస్యను అధిగమించవచ్చునన్నారు. ఈ తనిఖీల్లో వీఆర్వో లోవరాజు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడికి అండ - జనసేన జెండా

**- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం**




**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** గత 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు అండగా నిలబడి వారి కోసం అలుపెరగని పోరాటం చేసిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆ పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ తాటికొండ రాజేంద్ర అన్నారు. శనివారం ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఆ పార్టీ శ్రేణుల మరియు ప్రజల సమక్షంలో రాజేంద్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కాకి స్వామి హాజరయ్యారు.

ముందుగా స్థానిక బస్టాండ్ సమీపంలోని జనసేన పార్టీ స్తూపం వద్ద జెండా ఎగరవేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా లేకపోయినా సామాన్యుడికి అండగా ఉంటూ గ్రామ స్థాయి నుండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషిచేసిన జనసేన పార్టీకి కార్యకర్తలు అంతా స్థాపించిన సంవత్సరం ఏ విధంగా కష్టపడ్డారో అదే ఉత్సాహంతో నేటికీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లోని నిబద్ధత పట్టుదలలే కారణమని పేర్కొన్నారు. అటువంటి నాయకుడు ఆధ్వర్యంలో జీవితాంతం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రతిజ్ఞ చేశారు. 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన గ్రామాల్లో స్వయంగా పర్యటించి పవన్ కళ్యాణ్ వేడుకలు నిర్వహించడం ఏ పార్టీ చరిత్రలోనూ చూడని మహా ఘట్టంగా అభివర్ణించారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధి కారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,47,790/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.77,318/-లు, కేశఖండన ద్వారా రూ.6,320/-, తులాభారం ద్వారా రూ.400/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.25,290/- మొత్తం రూ.3,57,118/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహొర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, గ్రామస్థులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో ఘనంగా జనసేన ఆవిర్భావ వేడుకలు



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు పార్టీ కార్యాలయం నందు శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాస ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు 40 అడుగుల జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సేవా లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ సారధ్యంలో జనసేన చాలా బలమైన పార్టీగా ఎదుగుతుందని, జాతీయ రాజకీయాల్లో కూడా జనసేన చక్రం తిప్పుతుందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జై జనసేన అంటూ నినాదాలు చేశారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 847 కేసులు పరిష్కారం



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం కోర్టు నందు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 847 కేసులు పరిష్కారమైనట్టు న్యాయాధికారులు తెలిపారు. లోక్ ఆధాలత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. మూడు ప్రత్యేక బెంచీల ద్వారా ఈ కేసులను పరిష్కరించారు. మొదటి బెంచ్‌కి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీహరి, న్యాయవాదిగా సరిదే నాగేశ్వరరావు, రెండవ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, న్యాయవాదిగా జి.ఎస్ భాస్కరాచార్యులు, మూడవ బెంచ్‌కు ఎం.విజయరామేశ్వరి, న్యాయవాదిగా ఏ. గీత వ్యవహరించారు. మొత్తం 847 కేసులు పరిష్కారం కాగా రూ.2,98,89,938 /- మొత్తంలో సెటిల్‌మెంట్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. క్రిమినల్ కేసులు 40, ఎన్.ఐ. యాక్ట్ కేసులు 8, ఎక్సైజ్ కేసులు 13, 726 అడ్మిషన్ కేసులు ఎంవిఓపీ కేసులు 21, సివిల్ కేసులు 39 పరిష్కారమైనట్టు తెలిపారు. ఒక ఎం.వి.ఓ.పీ. కేసు రూ.75 లక్షలకు సెటిల్ కావడం ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. 1988 సంవత్సరం నాటి పాత సివిల్ కేసు సబ్ కోర్టులో పరిష్కారం కావడం విశేషమన్నారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్ అదాలత్ ద్వారా ముగియడంతో సంబంధిత పక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. లోక్ అదాలత్ సందర్భంగా కోర్టు హాలులో న్యాయమూర్తుల సమక్షంలో కేసు పత్రాలు పరిశీలించి, పరస్పర చర్చల ద్వారా రాజీకి తీసుకువచ్చారు. ప్రజలు వేగంగా న్యాయం పొందేందుకు, కోర్టు వ్యయభారం తగ్గించుకునేందుకు లోక్ అదాలత్ వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## కామ్రేడ్ మోతా వెంకట్రావుకు విప్లవ జోహార్లు

**- ఏపీ రైతు - కూలీ సంఘం రాష్ట్ర నేత కర్నాకుల**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్టీయూ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కామ్రేడ్ మోతా వెంకటరావు 7వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామం శివారు రంగవల్లి నగర్లో వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ మోత వెంకటరావు కార్మి కులు, కర్షకులు, వెనుకబడిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి 2019లో మరణించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రధానంగా గౌరీపట్నం, రాజమండ్రి, ఏలేశ్వరం, అనకాపల్లి క్వారీ, క్రషర్ కార్మికుల వేతన ఒప్పందంలో కీలకపాత్ర వహించారన్నారు. కామ్రేడ్ మోత వెంకటరావు మరణం కార్మిక సంఘానికి తీరనిలోటని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, సత్తిబాబు, కీర్తి, లక్ష్మి, వెంకయ్యమ్మ, సూరిబాబు, లక్ష్మణరావు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట గ్రామంలో జనసేన ఆవిర్భవ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్స్ పంచి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగ్గంపేట మండలంలోని ఉన్న దివ్యంగులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అలాగే పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, వికలాంగులకు, ఆశా కార్యకర్తలులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ బాణా సంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణం వాటర్ ట్యాంక్ 30 వార్డు వద్ద జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సామర్లకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్ (వాసు ), నియోజకవర్గ సమన్వయకర్త మంచెం సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు విచ్చేసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. 13 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులకు గ్రామ పెద్దలకు స్వీట్లు పంచి ఆనంద వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ఓటమి నుండి విజయం వైపుకు వచ్చిన పార్టీ జనసేన పార్టీ అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీకి మారుపేరని, డబ్బుతో రాజకీయం చేయని ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాకినాడలో 'శ్రీ వేద జూనియర్ కాలేజీ' ఘన ప్రారంభం

**- ఐఐటీ, మెడికల్ అకాడమీని ప్రారంభించిన వ్యవస్థాపక అధ్యాపకులు ఏ.జి.పి, ఎస్.ఎస్.వి.**

**కాకినాడ సిటీ,మేజర్‌న్యూస్(సూర్యప్రతినిధి):** కాకినాడ నగరంలోని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, స్థానిక గుడారిగుంట, శ్రీ విద్య కాలనీ నందు శ్రీ వేద జూనియర్ కాలేజ్ ఐఐటీ మరియు మెడికల్ అకాడమీ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. విద్యాసంస్థ వ్యవస్థాపకులు మరియు ప్రముఖ అధ్యాపకులైన ఏ.జి.పి. మరియు ఎస్.ఎస్.వి. గార్లు ఈ కేంద్రాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు.




**లక్ష్యం: విద్యార్థుల విజయం**

**- వ్యాపారం కాదు, విద్యాబోధన**

ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ, శ్రీ వేద విద్యాసంస్థలు కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సేవా భావంతో ప్రారంభించినట్లు తెలిపారు. అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపకులే నేరుగా మేనేజ్‌మెంట్‌గా వ్యవహరించడం వల్ల పటిష్టమైన ప్రణాళికలతో బోధన సాగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

**ఈ అకాడమీ ప్రత్యేకతలు:**

- సమగ్ర శిక్షణ: ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఈఎపిసిఈటి, జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ మరియు నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ: సుదీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపకుల పర్యవేక్షణలోనే ప్రతి విద్యార్థి ప్రగతి.
- లక్ష్యం: విద్యార్థులను ఐఐటీయన్లుగా, ప్రతిభావంతులైన డాక్టర్లుగా తీర్చిదిద్దడమే ఏకైక ధ్యేయం.

**అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం**

2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ మరియు బైపీసీ విభాగాల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వ్యవస్థాపకులు పత్రికా పూర్వకంగా ప్రకటించారు. కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన విద్యాసంస్థకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమను అభినందించిన వారందరికీ ఏ.జి.పి. మరియు ఎస్.ఎస్.వి. కృతజ్ఞతలు తెలిపారు.

# ఆక్రమణల తొలగింపు లేనట్లేనా..!







**- జగ్గంపేటలో రహదారి విస్తరణ పనుల తీరిదీ..**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఈ చిత్రంలో తొలగిస్తున్నది చింత చెట్టు. గోకవరం రూట్లో కంటి ఆసుపత్రి సమీపంలో ఉంది. ఈ చెట్టు విస్తరణ పనులకు ఏ మాత్రం అడ్డంకిగా లేకపోయినా ఏ నాయకుడు ఖాళీ స్థలానికి అడ్డంగా ఉందో ఏమో పచ్చని చెట్టును నేల కూల్చారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న తాడిచెట్టు రహదారి విస్తరణకు అడ్డంగా ఉంది. ఈ చెట్టు వల్ల ఏ నాయకుడికి ప్రయోజనం లేకపోవడంతో తాడిచెట్టును కలుపుకుంటూనే రోడ్ వేసేసారు. దీనివల్ల అటుగా వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఏజెన్సీ ముఖద్వారం అయినా జగ్గంపేట నుండి గోకవరం వెళ్లే రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. గత 2018-2019 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రహదారి విస్తరణకు సుమారు 30 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కాత్రావులపల్లి నుంచి నరసాల వరకు ఈ పనులు చేపట్టారు. అయితే 2019లో వైసిపి ప్రభుత్వం అధికారులకు వచ్చింది. నాయకుల ఒత్తిళ్లతో ఆక్రమణల తొలగింపు విషయంలో అలసత్వం వహించారు. దీంతో ఆర్ అండ్ బి అధికారులు అనుకున్నంత స్థాయిలో రోడ్డు విస్తీర్ణం చేయలేకపోయారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగ్గంపేట- గోకవరం రోడ్డు విస్తరణ పనులు అంతంత మాత్రమే సాగుతున్నాయి. ఎక్కడ ఆక్రమణలు అక్కడే వదిలేసి రోడ్ వేసేస్తున్నారు. మట్టి బెర్మలు వెయ్యడానికి కాస్తంత జాగా కూడా లేదు. ఈ రోడ్డుకు అటు ఇటు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీటి ప్రవాహం వెళ్లేందుకు మార్గం లేదు. ఆధార పైనే మురుగు నీరు ప్రవహించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని రాజకీయాలకతీతంగా రోడ్డు విస్తరణ పనులలో ఆక్రమణలు తొలగించి రహదారి నిర్మాణాన్ని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్‌ను తనిఖీ చేసిన కాకినాడ ఆర్డీవో





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ గ్యాస్ బాటిలింగ్ యూనిట్‌ను శనివారం కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.మల్లిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ పంపిణీకి సంబంధించి ఇబ్బందులు సమర్థంగా ఎదుర్కొనేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ డివిజన్లో గల గ్యాస్ కంపెనీ లలో పంపిణీకి సంబంధించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ నందు రోజుకు 50 నుంచి 60 టన్నులు గ్యాస్ బాటిలింగ్ యూనిట్ సిలిండర్లు ఫీలింగ్ ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు సప్లై జరుగుతుందని, ఈ ప్రక్రియలో ఏ విధమైన ఆటంకం లేకుండా వాణిజ్య మరియు గృహ అవసరాలకు గ్యాస్ ఫిల్లింగ్ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి, వివరాలు ఆరా తీశారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంట అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు తదితర రెవెన్యూ సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే శిరీష దేవి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మోహన్ దంపతుల ద్వితీయ కుమార్తె నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి హాజర య్యారు. శనివారం రాజవొమ్మంగిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులు ముప్పన సాయి మౌనిక, పవన్ సాయిలను ఎమ్మెల్యే శిరీషాదేవి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆమె వెంట ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, తెదేపా సీనియర్ నాయకులు దంతులూరి శివరామచంద్ర రాజు (శివాజీ), రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, వర్మ, పెదిరెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిలు తక్షణమే చెల్లించాలి

**- డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్**

**- మండలంలో రూ.40 లక్షలు ఇంటి పన్ను వసూలు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను బకాయిలు తక్షణమే చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. మండలంలో 19 పంచాయతీలకు చెంది ఇప్పటివరకు రూ.40 లక్షలు ఇంటి పనులు వసూలు చేసినట్లు డిప్యూటీ ఎంపీడివో తెలిపారు. రాజవొమ్మంగి మేజర్ పంచాయతీలో ఇంటి పన్నులు రూ10 లక్షలు కట్టించాల్సి ఉండగా ఇప్పటికే సుమారు ఆరు లక్షల వరకు కట్టించడం జరిగిందన్నారు. మండలంలోని 18 పంచాయతీల్లో ఇంటి పన్నులు బకాయిలు పూర్తిగా వసూలు చేయడం జరిగిందని రాజవొమ్మంగి పంచాయతీలో బకాయిలు వసూలు చేయడానికి రంపచోడవరం నుండి డిప్యూటేషన్ పై మల్లేశ్వరరావు రావడం జరిగిందని త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రజల నుండి ఇంటి పనులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవోతో పాటు మరో అయిదుగురు పంచాయితీ కార్యదర్శులు, స్థానిక పంచాయతీ కార్యాలయం సిబ్బంది ఇరుసుమల్ల నూకరాజు శనివారం ప్రతి ఇంటికి, దుకాణాల వద్దకు వెళ్లి ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగింది. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## కిడ్నీ పేషెంట్‌కి రూ.10,000 ఆర్థిక సాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రెండు కిడ్నీలు పాడై వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది అక్షయ సేవా సంస్థ. వివరాల్లోకెళ్తే కొత్తపేట మండలం బిల్లకూరు గ్రామానికి చెందిన దోనబోయిన వెంకటేశ్వరరావు రెండు కిడ్నీలు పాడైపోయి కిడ్నీ ట్రాన్స్లేటేషన్ చేయించుకోవలని రూ.20 లక్షల వరకు ఖర్చవుతాదని డాక్టర్‌లు సూచించారు. వీళ్ళ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో అక్షయ సేవా సంస్థని సహాయం కోరగా 10,000 రూపాయలు సంస్థ సభ్యుల బాధితుని సోదరుడైన వెంకటేశ్వరరావుకి ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన సంస్థ సభ్యులందరికీ ధన్యవాదలు తెలిపారు కుటుంబ సభ్యులు.